



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 30 సెప్టెంబర్
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం



# పత్తి ఏసరు!

- ఎర్రబారిపోయి ఎదగని పత్తి మొక్కలు
- కంటతడి మిగిల్చిన అతివృష్టి, అనావృష్టి
- వర్షాలతో చేతికందని 'తెల్లబంగారం'
- సస్యరక్షణ చర్యలు పాటించకుండా చేసిన వానలు
- భూపాలపల్లి జిల్లాలో సుమారు రూ.50కోట్ల నష్టం!

**కాటారం**

భూపాలపల్లి జిల్లాలో ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో పత్తి సాగు అయింది. 92,759 ఎకరాల్లో రైతులు దీన్ని పండించారు. ఒక్క కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని కాటారం, మహాము త్తారం, మల్హర్, మహదేవపూర్, పలిమెల మండలా ల్లో 36వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో అడపదడపా కురిసిన వర్షాలతో జూన్‌లోనే రైతులు పత్తి గింజలు విత్తుకున్నారు. వీరిలో వందలాది మంది విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో వారు మళ్లీ మళ్లీ ప్రయత్నించారు. రెండు, మూడుసార్లు విత్తుకున్నారు. దీంతో ఖర్చులు తడిసిమోపెడయ్యాయి. జూలైలో జిల్లా లోని పలు మండలాల్లో వానలు దంచికొట్టడంతో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదైంది. దీంతో పత్తి పంటలు కోలుకొనే పరి స్థితి లేకుండా పోయింది. ఆగస్టు, సెప్టెం బరు మొదటి, రెండో వారంలోనూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కుండపోతగా వర్షం పడటం తో పత్తి పంటలో ఎదుగుదల నిలిచిపో యింది. దీంతో రైతులకు నష్టం వాటిల్లింది. పత్తి పంటలో కలుపు నివారణ, సస్యరక్షణ చర్యలు సకాలంలో నిర్వహించి పోషక ఎరువులను అందిస్తేనే పత్తిపంట నిజంగా తెల్లబంగారమే. అయితే.. ఈ ఏడా ది పత్తి పంట -మిగతా2లో



# ఆన్‌లైన్ సిస్టం ఉన్నా ఆగని దందా

- కలప పర్మిట్ పేరిట అక్రమ వసూళ్లు
- రూ. 500 వరకు చెల్లిస్తేనే అప్రూవల్
- తీరు మారని అటవీ శాఖ అధికారులు
- టింబర్ డిపోలు, సామిల్ యజమానులకు తప్పని తిప్పలు

**సుబేదారి**

కలప, అటవీ ఉత్పత్తుల తరలింపు కోసం కేంద్ర అటవీ శాఖ వన్ నేషన్-వన్ పర్మిట్ పేరిట ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయినప్పటికీ అటవీ అధికారుల అక్రమ వసూళ్ల దందా ఆగడం లేదు. గతంలో కలపకు మా న్యువల్‌గా పద్ధతిలో పర్మిట్లు ఇచ్చేందుకు టింబర్ డిపోలు, సామిల్ యజమానుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకునేవారు. ప్రస్తుతం ఆన్‌లైన్ విధానం ఉన్నా వారిలో మార్పు రాలేదని వారు వాపోతున్నారు. హనుమకొండ జిల్లాలో 100 వరకు టింబర్ డిపోలు, సామిల్స్ ఉన్నాయి. గృహావసరాలకు వినియోగించడానికి టేకు, ఇతర కలప కోసం ఫారెస్ట్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. ఇందుకోసం టింబర్ డిపో య జమాని తప్పనిసరిగా స్థానిక రేంజ్ ఆఫీసర్ ద్వారా పర్మిట్ తీసుకొని కలప విక్రయించాలి. పర్మిట్ కోసం రూ. 100 చెల్లించి నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టం పోర్టల్‌లో డిపో లైసెన్స్, ఫోన్ నంబర్, కలప ర కం, సైజు, రవాణా చేసే ప్రాం తం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలి. హనుమకొండ జిల్లా అటవీశాఖ అధికారులు కలప పర్మిట్లకు టింబర్ డిపో, సామిల్ య జమానుల నుంచి అక్రమంగా -మిగతా2లో

# ‘పత్తి’ ఎసరు!

-మొదటి పేజి తరువాయి

ఎదిగే దశలో ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురిశాయి. దీంతో గడ్డి బాగా పెరిగి కలుపు నివారణ సాధ్యం కాలేదు. రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టలేకపోయారు. దీంతో చీడపీ డల కారణంగా పత్తి పంటకు ఎదుగుదల లేకుండా పోయింది.

**నల్లరేగడి నేలల్లో ఇబ్బందులు**

పత్తి పంట సాధారణ పరిస్థితుల్లోనైతే నల్లరేగడి నేలల్లోనే అధిక దిగుబడులు ఇస్తుంది. మంచి యా జమాన్య పద్ధతులు పాటిస్తే లాభాల పంటే. నల్లరే గడి నేలల్లో తేమశాతం ఎక్కువగా ఉంటే మాత్రం పత్తి పంట ఎదుగుదలలో ప్రభావం చూపుతుంది. ఈ సీజన్‌లో భారీ వర్షాలతో నల్లరేగడి నేలలు నీటిని ఎక్కువగా పీల్చుకోవడంతో పత్తి పంట ఎదగని పరిస్థి తి తలెత్తింది. వేలాది ఎకరాల్లో పత్తి పంటకు ఎడతెగ ని వర్షాలతో ఓ వైపు ఎర్రబారి పోయింది. మరోవైపు కలుపు సమస్య తీవ్రమై దిగుబడులు సరిగా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదనతో ఆందోళన చెందు తున్నారు. మంచి యాజమాన్య పద్ధతులు పాటించి, వాతావరణం అనుకూలిస్తే పత్తి చౌక నేలల్లో 7-9 క్వింటాళ్లు, నల్లరేగడి నేలల్లో 10-15 క్వింటాళ్లు దిగు బడులు వస్తాయి. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి పరిస్థితిలో దెబ్బతిన్న చేలల్లో ఎకరాకు 3-4 క్వింటాళ్లు కూడా దిగుబడులు రాలేదు. దీంతో పెట్టుబడులు కూడా వెళ్లవని రైతులు నైరాశ్యాన్ని వ్యక్తం చేస్తున్నా రు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో చౌక నేలల్లో పత్తి పం ట బాగానే ఎదిగింది. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలతో సుమారు 15వేల ఎకరాల్లో పత్తి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. భారీ వర్షాలకు పత్తి పంట నష్టంతో రైతులు దాదాపు రూ.50కోట్లు ఆదాయం కోల్పోనున్నారు. పత్తి పంట పూర్తిగా దెబ్బతిని ఎకరాకు 1-5క్వింటాళ్ల దిగుబడు లు రాక పెట్టుబడులు వెళ్లని రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆన్‌లైన్ సిస్టం ఉన్నా ఆగని దందా

-మొదటి పేజి తరువాయి

డబ్బులు వ సూలు చేస్తున్నారు. పర్మిట్ జారీచేయాల్సిన రేంజ్ ఆఫీసర్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే సర్టిఫై చేసినట్లు ఆన్‌లైన్‌లో చూపించి, సంబంధిత టింబర్ డిపో యజమాని నుంచి ఒక్కో పర్మిట్‌కు రూ. 300 నుంచి రూ. 500 తీసుకున్న తర్వాత నే అప్రూవల్ కోసం ఫైల్‌ను పైస్థాయి అధికారికి పంపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయంలో హనుమకొండ అటవీ శాఖ కా ర్యాలయంలో పర్మిట్ ఇచ్చే సెక్షన్ సిబ్బంది కి, రేంజ్ ఆఫీసర్లకు మధ్య పంపకాల్లో విభేదాలు వచ్చాయి. ఆన్‌లైన్ డాటా చేసే కం ప్యూటర్ సిబ్బందికి ఒక్కో పర్మిట్‌కు రూ. 30 మాత్రమే ఇస్తుండడంతో వాటిని పెం డింగ్‌లో పెట్టినట్లు తెలిసింది. ప్రస్తుతం దా నిని రూ. 50కి పెంచి టింబర్ డిపోల నుంచే వసూలు చేస్తున్నట్లు యజమానులు చెబుతున్నారు. ఈ దందా ఉన్నతాధికారులకు తెలిసే జరుగుతున్నట్లు సమాచారం.

# 1908లో నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే..
# కానీ రేవంత్ కూలగొడుతున్నడు

**హైదరాబాద్ :** మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ తన పోరాటాన్ని వేగవంతం చేసింది. హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పార్టీ నేతలు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులకు బీఆర్‌ఎస్ నేతలు ధైర్యం చెప్పారు. మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాధితులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు. బలిసినోళ్లకు ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా..? మీకు ఇబ్బంది వస్తే.. తెలంగాణ భవన్‌కు రండి.. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తామని బాధితులకు హరీశ్‌రావు భరోసానిచ్చారు. అత్యవసరమైతే ఫోన్ చేయండి.. పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.. రేవంత్‌రెడ్డి బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు.. మౌనం వీడి మూసీ సుందరీకరణ మానుకో. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుండ్రు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండని హరీశ్‌రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలో మందులు లేవు.. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించండని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. రేవంత్.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు. మొద్దు నిద్ర పోతున్న రేవంత్ రెడ్డిని తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినం. ఆపదొస్తే ఫోన్ చేయండి.. అర్ధగంటలో మీ ముందుంటా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది..**

మీ బాధ చూస్తుంటే.. నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్.. మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది.. కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్ధం కావాట్లేదు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు అండగా నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీ నేతలు.. హైదర్‌షాకోట్‌లో బాధితుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా




హరీశ్‌రావు మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండండి.. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దన్నారు. రేవంత్ ప్రభుత్వం.. మీ ఇండ్లు ముట్టుకోకుండా మేం అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. బుల్డోజర్లు వచ్చినా.. జేసీబీలు వచ్చినా.. ముందు మిమ్మల్ని దాటి రావాలి. హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మీరు అధైర్య పడొద్దు.. ప్రాణాలు తీసుకొవద్దు.. మీ ఇండ్లకు ఏం కాకుండా మేము అడ్డుపడతామని హరీశ్‌రావు భరోసానిచ్చారు.

**కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..**

1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి.. మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి..? ఇందిరమ్మ పాలన అంటే%ా% పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేది. కానీ మీ ఇందిరమ్మ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నావ్. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది. కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి అని హరీశ్‌రావు సూచించారు.

**నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ..**

దేశాన్ని కాపాడటం కోసం సరిహద్దులో పోరాటం చేసిన సైనికులు.. ఇప్పుడు ఇండ్లు కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుంది. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ. ముందు నువ్వు ఇచ్చిన హామీలు నెరవేర్చు.. వృద్ధులకు పింఛన్, రైతులకు రైతుబంధు, మహిళలకు 2500 ఇవ్వు, ఉద్యోగులకు డీఏ ఇవ్వు, దానికి లేని డబ్బులు మూసీ సుందరీకరణకు లక్షా యభై వేల కోట్లు ఎక్కడికెళ్లి వచ్చినయ్..? అని హరీశ్‌రావు నిలదీశారు.

**కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి..**

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడుతామని హరీశ్‌రావు తెలిపారు. అవసరమైతే ఏరియాకు ఒక ఎమ్మెల్యే ఉండి మీ ఇండ్లు కాపాడుతాం.. మూసీని ఆక్రమించి ఆరు పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కడుతుంటే ఎందుకు కూలగొట్టట్లే. బలిసినోళ్ల దగ్గరుండి కట్టిస్తున్నావ్.. పేదల ఇండ్లకు మాత్రం నోటీసులిస్తావా.. పేదలకు బీఆర్‌ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి అని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు.

## ఆవుల కేతమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**
రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆవుల కేతమ్మ ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు రాజరాజేశ్వరస్వామి దేవాలయం సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై టీస్ 24 టి 0651 బొలెరో వాహనం లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం, సుమారు 10, వేల రూపాయలు ఖరీదు చేసే బియ్యం .బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని మాలోత్ రాజేందర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఎవరికి వారే ఏకగ్రీవాలు...!

### - దాదాపు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు సంబరాలు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**
మండలంలోని ఉమ్మడి లాలుతండ గ్రామ పంచాయతీలో గల ప్రస్తుత రాముతండ గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డ్ మాస్ కుంట తండా వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే బానోత్ నరేష్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు భూక్య మీటు నాయక్ సమక్షంలో ప్రకటిస్తూ తండా వాసులు సంబరాలు చేసుకున్నారు.ఎన్నికలు రాకముందే అభ్యర్థులను ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య మీటు నాయక్ మాట్లాడుతూ దాదాపు ఏకగ్రీవంగా ఎన్నికయిన్నట్లేనని తెలిపారు.ఎవరైన ఇతర పార్టీల నుండి పోటి చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ నరేష్ నాయక్ గెలుపు ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తండావాసులు పాల్గొన్నారు

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినులు

**మరిపెడ,సెప్టెంబర్29 (ప్రజా జ్యోతి) :**
వురిమళ్ళ ఫౌండేషన్ మరియు అక్షరాల తోవ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వురిమళ్ళ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినులు నందిగామ స్వరూప, జి.లక్ష్మీ నందినిలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వారికి అరుదైన గౌరవం దక్కింది.ప్రతిభాపురస్కారాలను విద్యార్థినులకు ఈరోజు ఖమ్మం లోని మంచి కంటి భవన్ లో నిర్వాహకులు అందజేశారు.సాహిత్యం పై మక్కువతో తెలుగు ఉపాధ్యాయులు నాగమోహన్ యెలిశాల గారి ప్రోత్సాహంతోపెన్ కౌంటర్ మరియు చైతన్య దీపాలు పుస్తకాల పై విద్యార్థినులు రాసిన సమీక్షలు పోటీలో ఉత్తమ స్థానంలో నిలిచి సమీక్షల సమాహారం పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్నాయి. విద్యార్థినులను పోటీ నిర్వాహకులు, మరిపెడ



మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ రుజ్మాన్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు.





**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**
రాయపర్తి మండలం ఊకల్ గ్రామము బాలాజీ తండా గ్రామంలోదమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, ఏమ్మెల్సీ లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.

### -రాయపర్తి పరిరక్షణ కమిటీ

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**
రాయపర్తి మండల మండల కేంద్రానికి ప్రధాన త్రాగునీటి వనరు గా ఉన్న మంచినీళ్ళ చెరువు పరిరక్షణ ఉద్యమాలలో భాగంగా సోమవారం నిర్వహించ తలపెట్టిన ఛలో కలెక్టరేట్ గ్రామంలోని ఇంటికొకరు చొప్పున స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధుల బృందం కోరింది. ఆదివారం అంగడి మైదానంలో అఖిలపక్ష నేతలు, రాయపర్తి పరిరక్షణ కమిటీ ప్రతినిధులు, గ్రామంలోని అన్ని వర్గాల యువత, రైతులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ మంచినీళ్ల చెరువును శ్రీ సత్యనారాయణ స్వామి హేచరీస్ బారి నుండి కాపాడేందుకు చేపట్టిన ఉద్యమాలలో భాగంగా ఛలో



కలెక్టరేట్ కు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాయపర్తి లోని ప్రజలంతా స్వచ్ఛందంగా సాగుతున్న మంచినీళ్ల చెరువు పరిరక్షణ మహొూద్యమానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**తొర్రూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి ) :**
స్నేహితుని కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొమ్ము రామచందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయనతోపాటు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10 తరగతి చదివిన స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తలచారు. అనుకున్నదే తడవుగా స్నేహితులతో మాట్లాడి 20 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సదరు మొత్తాన్ని భార్య రమ, కుమారులు శ్రీకాంత్, రాజుకు అందజేశారు.సహాయం చేసిన వారిలో దీకొండ శ్రీనివాస్, వెంకటరమణ, కృతి రెడ్డి, ఎద్దు కొమురెల్లి, సారయ్య, బాదం వెంకన్న, శ్రీనివాసచారి, సునీత, సంధ్యారాణి, కుమారస్వామి,వెంకటరెడ్డి,మేష్, ఐలయ్య, పద్మ, హేమలత.నవీన్.సంపత్,వెంకటేశ్వర్ల, రాజు, ఉమారాణి , కవిత, సోమనరసయ్య, రామ్మూర్తి, ప్రవీణ్,కొమ్ముఅరుణ, శ్రీలత,రమ ఉన్నారు.



# గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు






**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు మహిళ ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మ లను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి పాడి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగని ప్రపంచంలో ప్రతి దైవాన్ని పూలతో పూజిస్తే ఆ పూలనే పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగని ఈ పండుగ బొడ్డెమ్మతో మొదలై 9 రోజులు తీరొక్క రకంగా పసుపు ముద్దను గౌరమ్మగా కొలిచే ఘనతకు నిదర్శనం మన తెలంగాణ బతుకమ్మ పండుగని అయన అన్నారు.ఇలాంటి ఘనమైన బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అందరూ కలిసి మెలిసి ఆడుతూ తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలకు ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహదేవపూర్ మండల విద్యాధికారి డి.శంకరయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటమే ఊపిరిగా కొనసాగుదాం

**– గుణికంటి రాజన్న.సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు**



**ఇనుగుర్తి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**
సామాజిక,రాజకీయ,ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడమే కమ్యూనిస్టులు లక్ష్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణిగంటి రాజన్న కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ సిపిఎం గ్రామ శాఖ మహాసభను గంజి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మొదలుకొని నేటి వరకు దేశంలో,రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల జీవన పరిస్థితుల్లో,స్థితిగతుల్లో ఎలాంటి మౌలిక మార్పులు జరగకపోవడం అత్యంత విచారకరమని అన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు అత్యంత విఫలమయ్యారని అన్నారు. దీంతో నిరుద్యోగం పెరిగి అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు.ప్రధానంగా పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చి నిరుపేద గిరిజన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని అన్నారు.రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి,భూమిని లేని పేదలందరికీ రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.కార్మిక వర్గం ఐక్యతతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ శాఖనూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మార్తి నేని పాపారావు,రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి,నెల్లికుదురు మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిలక్ గౌడ్,మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,కవటి నరసయ్య, అల్పుగొండ సావిత్ర, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు తో పాటు గ్రామ శాఖ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో పోలీసుల కార్డెన్ సర్చ్



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని ముకునూర్ గుత్తికోయ గూడెంలలో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచందర్ రావు, పాలిమెల ఎస్సై తమాషా రెడ్డితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, కొత్తవారు ఎవరు వచ్చిన తమకు సమాచారం అందించాలని, అలాగే మీ గూడెం నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన ఆ సమాచారం మాకు తప్పకుండా తెలియజేయాలని తెలిపారు. మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు జరుగుతున్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి పోలీస్ వారికి సహకరించాలి కోరారు.అలాగే వెంచపల్లి మరియు బూరుగూడెం లోని ఫెర్రీ పాయింట్లని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు మహదేవ్ పూర్ సిఐ రామచందర్ రావు, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి,ఘనపూర్ ఎస్సై అశోక్, ఆర్ఎస్ఐ ఫిరోజ్ మరియు స్పెషల్ పార్టీ, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూర్పు కోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పు కోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఆదివారం ఉదయం పోచమ్మ గుడి దగ్గర స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని కులాల పెద్దలు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలిపారు. ఉమ్మడిగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు ప్రజలకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా అందరు ఐక్యంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. నూతన కమిటీ కన్వీనర్ (గౌరవ అధ్యక్షులు)గా బోగి సువర్ణ సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అలాగే కమిటీ సభ్యులుగా బోయిని దూడయ్య, కందిమల్ల మహేష్, సంగరాబోయిన విజయ్, గన్నారపు రమేష్, చుంచు జగదీష్, ఎల్లయ్య, వీరాస్వామి,బెదరా వీరన్న, సంగరాబోయిన చందర్, ఉమేష్, వాసుదేవ్, రాంబాబు, రాజకుమార్, శ్రీధర్ రెడ్డి, ధర్మరాజు,మేకల కుమార్, బంగారి శ్రీను, అల్లం కేశవరాజు, రాజమల్లు, రఘు, పెసరు కుమార్, సంగని శివ, ఐలయ్య, సారంగపాణి, కిరణ్, దేవేందర్, రవీందర్ లతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కట్ర్యాల హైస్కూల్ లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 30-9-2024 సోమవారం రోజున పర్వతగిరి రాయపర్తి మరియు వర్ధన్నపేట మండలల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడునని ఎస్జీఎఫ్ జోనల్ సెక్రెటరీ గుగులోతు సోమన్న, తెలిపారు. ఖోఖో,కబడ్డీ మరియు వాలీబాల్ క్రీడలలో అండర్-14 అండర్-17 కేటగిరిలలో కేవలం బాలరు (బాయ్స్) మాత్రమే వేరువేరుగా పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఒక్కొక్క క్రీడాంశంలో ఒక్కొక్క పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున పంపించగలరు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9:00 పంపించగలరు. క్రీడలలో పాల్గొనే విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారీ చేయు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము తీసుకొని రాగలరు. విద్యార్థులు అందరికీ లంచ్ ఏర్పాటు చేయనైనదని ఎస్ జి ఎఫ్ ఐ, సెక్రటరీ సోమన్న తెలిపారు...

# మహబూబ్ ఖాన్ కి పితృవియోగం

-పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్





**నరసింహుల పేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**

మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు రమన్నా గూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ తండ్రి మృతి చెందడంతో మహబూబ్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించి అతని తండ్రి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అలాగే వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు.

# ముసిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

-దసరా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పట్టణంలోని సానిటేషన్, వీధి దీపాలు ,మంచినీటి సౌకర్యాలపై దిశా నిర్దేశం చేస్తూ పట్టణంలో పరిశుభ్రత తో పాటు ప్రజలకు మంచినీటి సౌకర్యాలు అందించుటకు అధికారులు కృత నిశ్చన్తో పనిచేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకో పడుతుందని అన్నారు. మంచినీటి సౌకర్యం కొరకు అమృత్ పథకంలో 30 కోట్ల రూపాయలు మంజూరు వచ్చిందని పట్టణంలోని గతంలో నిర్మించిన ట్యాంకులతో పాటు నూతన ట్యాంకు నిర్మాణం పరితకతను పూర్తి చేయాలని గతంలో పెండింగ్లో ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి అందించాలని అన్నారు. మురికి కాలువలు రోడ్లు శుభ్రం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వాతావరణంలో అందించాలని దిశ నిర్దేశం చేశారు.తెలంగాణలో అతి పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను యధావిధిగా నిర్వహించాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచి విద్యుత్ కాంతుల్లో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ఈ జొన్న ఏఈ రాజేష్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయకుమార్ , ములకల వినోద సాంబయ్య ఓర్సు అంజలి శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు లు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలోని శ్రీ విజయ దుర్గా మాత పండగ తేదీలు ఖరారు

**జనగామ జిల్లా సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి ):-**

జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట ప్రాంగణంలో ఉన్న విజయదుర్గా మాత పండగలను నిర్వహించాలని నిర్ణయించుకొని ఈరోజు అమ్మవారి ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల పెద్దలు.వివిధ రాజకీయ పార్టీ నాయకులు. వివిధ వ్యాపార వర్గాల పెద్దలు. ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.పండగ నిర్వాహన విషయమై పురోహితులు చేసిన సూచన మేరకు గతంలో అమ్మవారి గుడికి ఎదురుగా నిర్మాణం చేసిన శివాలయం అక్కడి నుండి ఆలయ ప్రాంగణంలోని వాయువ్యం దిశలో పునర్ నిర్మాణం చేపట్టాలని పురోహితులు చేసిన సూచనలను పాటిస్తూ ఈరోజు ప్రహరీ గోడకు నిర్మాణం భూమి పూజ చేయడం జరిగింది. ముందుగా బాల ఆలయ నిర్మాణం చేపట్టి శివాలయం లో ఉన్న స్వామి గారల విగ్రహాలను బాల ఆలయంలోకి తరలించాలని తర్వాత శివాలయ నిర్మాణం చేపట్టాలని పురోహితులు సూచించారు. పురోహితులు చేసిన సూచనలు పరిగణలోకి తీసుకొని కార్యచరణ వెంటనే రిపొందించి ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు పెద్దలు చేసిన సూచన మేరకు రేపు ఉదయం నుండి బాలాలయ నిర్మాణం చేపట్టడం కోసం. నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే అమ్మవారి పండుగలను అక్టోబర్ 15.16.17. తేదీలలో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించనైనది ఇట్టి కార్యక్రమానికి దుర్గామాత ఆలయ అధ్యక్షులు. పిట్టల సత్యం అధ్యక్షత



వహించగా ముఖ్యఅతిథిగా జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య చంద్రగిరి రాజమౌళి. లక్ష్మీనారాయణ నాయక్ . కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత. గాదెపాక. రామ్ చందర్. మారబోయిన పాండు. బోట్ల శ్రీనివాస్ మల్లిగారి. చంద్రకళ రాజు. కర్రే. శ్రీనివాస్. జూకంటి శ్రీశైలం. మంత్రి సుమా శ్రీశైలం. గుర్రం నాగరాజు. వివిధ కుల సంఘాల పెద్దలు. బాల్ దే. మల్లేశం. కానుగంటి శేఖర్. ఊడుగుల కిష్టయ్య. పిట్టల కుమార్. బండ యాదగిరి రెడ్డి.కీర్తి నర్సయ్య.నల్గొండ మహేందర్. పాముకుట్ల మధు గౌడ్.. కడింగుల రామచందర్. ఉల్లెంగుల నరసయ్య. రామగిరి శ్రవణ్. నా రోజు రామేశ్వర చారి. మల్లిగారి మధు. కొణిదెల పోచయ్య. నీల యాదగిరి. మేడ శ్రీనివాస్. అరకాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మ. ఈ ఏడాది బతుకమ్మ పండుగ తేదీలు ఇవే.

-బతుకమ్మ పండుగ డేట్స్ 2024.ఈ రోజు ఏ బతుకమ్మని పూజించాలి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**

తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఈ ఏడాది 2024 లో భాద్రపద అమావాస్య అక్టోబరు 02న వచ్చింది. ఈ రోజు ప్రారంభమయ్యే వేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగి... అక్టోబరు 10 తో ముగుస్తాయి. భాద్రపద అమావాస్య ( అక్టోబరు 02 నుంచి దుర్గాష్టమి అక్టోబరు 10) వరకూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

1).అక్టోబర్ 02 బుధవారం భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య

మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజు జరుగుతుంది.

2).అక్టోబర్ 03 గురువారం ఆశ్వయుజ శుక్ల పాడ్యమి - అటుకుల బతుకమ్మ

రెండో రోజు అటుకుల బతుకమ్మ నవరాత్రి కలశ స్థాపన రోజు జరుపుకుంటారు

3).అక్టోబర్ 04 శుక్రవారం ఆశ్వయుజ శుక్ల విదియ - ముద్దపప్పు బతుకమ్మ

మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ

4).అక్టోబర్ 05 శనివారం ఆశ్వయుజ శుక్ల తదియ - నానే బియ్యం బతుకమ్మ

నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ

5).అక్టోబర్ 06 ఆదివారం ఆశ్వయుజ శుక్ల చవితి - అట్ల బతుకమ్మ

ఐదో రోజు అట్ల బతుకమ్మ

6).అక్టోబర్ 07 సోమవారం ఆశ్వయుజ శుక్ల పంచమి - అలిగిన బతుకమ్మ

ఆరో రోజు అలిగిన బతుకమ్మ - ఈ రోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు

7).అక్టోబరు 08 మంగళవారం ఆశ్వయుజ శుక్ల షష్టి - వేపకాయల బతుకమ్మ

ఏడో రోజు వేపకాయల బతుకమ్మ

8).అక్టోబరు 09 బుధవారం ఆశ్వయుజ శుక్ల సప్తమి - వెన్నముద్దల బతుకమ్మ

ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ

10).అక్టోబరు 10 గురువారం ఆశ్వయుజ శుక్ల అష్టమి ( దుర్గాష్టమి) - సద్దుల బతుకమ్మ

బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు బతుకమ్మలను గడిచిన రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. ఈ రోజు ఆఖరి రోజు కావడంతో సంబరాలు అంబరాన్నంటుతాయి. భారీ బతుకమ్మలు తయారు చేసి ఆడిపాడిన తర్వాత..తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు. ఈ వేడుక దుర్గాష్టమి రోజు జరుపుకుంటారు. బతుకమ్మ పండగ తెలంగాణలో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు కానీ వేల ఏళ్లుగా కొనసాగుతోందని చెప్పేందుకు చాలా కథలున్నాయి. దీని వెనుక ఎన్నో కథలు చెబుతారు. జగన్మాత మహిషాసురుడిని చంపిన తర్వాత అలసటతో మూర్ఛపోయిందట. ఆమెను మేల్కొలిపేందుకు స్త్రీలంతా గుమిగూడి ప్రార్థించారట. బతుకమ్మా అంటూ పాటలు పాడారట..సరిగ్గా పదో రోజు ఆమె నిద్రలేచిందని అప్పటి నుంచి బతుకమ్మ వేడుక జరుపుకుంటున్నాని ఓ కథనం ప్రచారంలో ఉంది. ఈ వేడుకలో అలిగిన బతుకమ్మ రోజు మినహా మిగిలిన రోజుల్లో అమ్మవారికి రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తుంటారు. ఈ వేడుకల్లో పాల్గొనే తెలంగాణ ఆడబిడ్డలను చూసేందుకు రెండు కళ్లు సరిపోవు...

# దేశ సంపదనుకు కొల్లగొడుతున్న బిజెపి జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి

**-ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృందం చేయాలి**

**-సిపిఎం మండల కార్యదర్శి కే లింగయ్య**



**ఐనవోలు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను కొల్లగొడుతూ పెట్టుబడిదారులకు అప్పచెప్పుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని. సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మండల కార్యదర్శి కే.లింగయ్యలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం అయినవోలు మండలం వెంకటాపురం గ్రామం లో మాదాసి సలీంరాజు హాల్లో మూడవ మహాసభ ఉప్పాలయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభం సూచికగా పార్టీ జెండాను ఉప్పలయ్య జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీల నాయకులు ఈ మధ్యకాలంలో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ.... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన మండిపడ్డారు. రైతంగం కు కనీస మద్దతు ధర కావాలని పోరాటం సందర్భంగా మద్దతు ధర ఇస్తామని మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని నిరుద్యోగం, పేదరికం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిందని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మలచడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక అని కొత్త రాగం పాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు జరపడంలో ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు రుణమాఫీ 60 శాతంకు మించి జరగలేదన్నారు. కుంటి సాకుల పేరుతో 40 శాతం మందికి ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. రైతు భరోసా అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల భారిన పడుతున్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. వరి పంట కోతకు వస్తుండడంతో వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని, తగిన మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని, అన్ని రకాల ధాన్యానికి 500 బోనస్ ఖరీఫ్ నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు పించన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నూతన కార్యదర్శులుగా దీకొండ ఉప్పలయ్య, మాదాసి పోచమ్మ, సహాయ కార్యదర్శిగా కే నారాయణ రెడ్డి, సరోజన ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసి యాకూబు అయినవోలు మండల కమిటీ సభ్యులు దర్శనాల సంపత్ ,కే. నారాయణ రెడ్డి, బొమ్మ కంటి యాకయ్య. కే కవిత. మణెమ్మ. రాజు జక్కుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను బెదిరిస్తున్న సొసైటీ చైర్మన్

**-చలివాగు ప్రాజెక్టును కాంట్రాక్టర్ ఇస్తాం**



**శాయంపేట 29 ప్రజా జ్యోతి :** మండలంలోని పెద్దకోడపాక చలువాగు ప్రాజెక్టు చెరువును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి గత కొన్ని నెలల నుండి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మికులు వాపోయారు. ఆదివారం మత్స్య కార్మికులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 13 గ్రామాల మత్స్య కార్మికులం చాపలు పట్టుకుంటూ జీవనం గడుపుతుంటాం, పది సంవత్సరాల క్రితమే రద్దయిన కాంట్రాక్టర్ సిస్టన్ని మళ్లీ సొసైటీ చైర్మన్ చలివాగు ప్రాజెక్టును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ప్రాజెక్టు చెరువును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ నా యొక్క మాటలు వినకుంటే మీయొక్క సభ్యత్వాలు రద్దు చేస్తానంటూ బెదిరిస్తున్నారన్నారు. నెల రోజులకు ఒకసారి పెద్ద మనుషుల సమావేశం అంటూ నూతన సభ్యత్వాలు ఇప్పిస్తామంటూ పెద్దమనుషులను పిలిపించుకొని ఒక్కరికి 500 రూపాయలు చొప్పున వారి ఖర్చుకు ఇచ్చుకుంటూ అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకుంటున్నాడని వాపోయారు. దీంతో కొంతమంది పెద్దమనుషులు అగ్రిమెంట్ పై సంతకాలు చేయకుండా వచ్చారన్నారు. చైర్మన్ కు సన్నిహితంగా ఉన్న పెద్ద మనుషులతో సంతకాలు తీసుకొని రెండు రోజుల్లో చలివాగు ప్రాజెక్టును కాంట్రాక్టర్కు ఇస్తానంటూ బెదిరిస్తున్నాడన్నారు. కాంట్రాక్టర్ తీస్తే మా యొక్క కుటుంబాలు రోడ్డు పాలవుతాయని మాకు చావే దిక్కవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రద్దయిన కాంట్రాక్టర్ సిస్టం మళ్లీ తీసుకొస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు చొరవ తీసుకొని మత్స్య కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పల్లెబోయిన భాస్కర్, కరుణాకర్, పల్లవి రాజు,అల్లం కుమార్ స్వామి, కుక్కల రవీందర్, కానబోయిన దశరథం, మోరే రాజు,పిట్టల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :** చంటయ్యపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ పశు వైద్యాధికారి పందిళ్ళ శంకర్ రెడ్డి సతీమణి దేవేంద్ర మృతి చెందడంతో శంకర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఆదివారం మండలంలోని చంటయ్యపల్లి గ్రామం నకు చెందిన రిటైర్డ్ పశువైద్యాధికారి ప్రస్తుతం కరీంనగర్ డైరీ జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న పందిళ్ళ శంకర్ రెడ్డి సతీమణి దేవేంద్ర అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రవీణ్ రెడ్డి హాజరై మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అంతిమయాత్రలో కరీంనగర్ డైరీ అధ్యక్షులు రాజేశ్వరరావు తో పాటు అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు హాజరై మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి పరామర్శించారు. ప్రవీణ్ రెడ్డి వెంట ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ ముఖర్జీ , ముల్కనూర్ సహకార డైరీ జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి, గుర్రాల మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలి

**- మట్వాడ సిఐ టి గోపి**

**- ఆటోడ్రైవర్ లకు కౌన్సెలింగ్ నిర్వహణ**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని, వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని మట్వాడ సిఐ టి గోపి ఆటో డ్రైవర్లకు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో ఒక ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ప్రయాణికుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని సోషల్ మీడియా సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం అందుకున్న నిమిషాల వ్యవధిలోనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్సై సాంబయ్య, బ్లూ కోర్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విజిబుల్ పోలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్ల అందరిని స్టేషన్ కు తీసుకెళ్ళి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని, ఆకతాయి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రయాణికులను దైవంగా భావించాలని సూచించారు. ప్రతిక్షణం నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆకతాయి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తామని బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు పోలీసులకు తెలిపారు.

# మార్కెట్ చైర్మన్ కు సన్మానం



**కేసముద్రం/నెల్లికుదురు, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన గంట సంజీవరెడ్డిని కల్వల గ్రామానికి చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లా యాదవ్ రెడ్డి, కమిటీ సభ్యులు గంటా బాలకృష్ణారెడ్డి, సామల వెంకన్న, సంద పవన్, సామల రమేష్, మండ శేఖర్ రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్, పోతబోయిన ఉప్పలయ్య, మర్యాద వెంకన్న, దయ్యాల యాకన్న తదితరులు ఉన్నారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**శాయంపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:**
గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి గుడుంబాను బైకును స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఎస్సై జ్యోతి తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పత్తిపాక గ్రామంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అనుమానంతో బాబు శివ తిరుపతి ని ఆపి తన ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 30 లీటర్ల గుడుంబా ఉండడంతో తనను అరెస్టు చేసి గుడుంబాను బైక్ ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వారి వెంట కానిస్టేబుల్స్ అఖిల్ దిలీప్ ఉన్నారు.

## ములుగు జిల్లాకు అదనంగా సెమీ డీలక్స్ బస్ సర్వీసులు

- హన్మకొండ నుండి ములుగు మీదుగా ఏటూరునాగారం
- ములుగు జిల్లా ప్రయాణికులకు తప్పనున్న ఇబ్బందులు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని హన్మకొండ నుండి ములుగు మీదుగా ఏటూరునాగారం రూట్లలో సెమీ డీలక్స్ బస్సులు నడుపుతున్నామని వరంగల్ రిజనల్ మేనేజర్ డి.విజయభాను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ములుగు జిల్లా ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టిజిఎస్ఆర్టీసి బస్సులలో సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు.ఉదయం, సాయంత్రం ఆఫీస్ వేళల్లో అదనపు సెమీ డీలక్స్ బస్సులు నడవనున్నాయని తెలిపారు. సెమీ డీలక్స్ సమయాలు: హన్మకొండ నుండి ఏటూరు నాగారం ఉ.7:30,8:45,మ .1:20, 2:10,ఏటూరునాగారం నుండి హన్మకొండకు ఉ.10:10,11:30, సా.4:00,5:00,ములుగు నుండి హన్మకొండకు ఉ.11:35,12:55, సా.5:25,6:25 ఉంటాయని అన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రిన్సిపాల్ రామాంజనేయులు ఎంపిక

**శాయంపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** ఉత్తమ ఉపాధ్యాయులుగా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన రామాంజనేయులు ఎంపికయ్యారు. ఎర్రవల్లి ఎక్స్ రోడ్, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నాడు , ఆదివారం ట్రస్మ నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో గద్వాల శాసనసభ్యులు అయినా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులు మీదుగా అవార్డు అందుకున్నాడు, రామాంజనేయులు కి ఏకశిల గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి , పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఆన్లైన్లో చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**
ఆన్లైన్లో చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ములుకనూరులో చోటుచేసుకుంది.మండలం లోని ముల్కనూరు గ్రామానికి చెందిన మాడుగుల అనిల్(29) అనే వ్యక్తి డిగ్రీ చదివి నిరుద్యోగిగా ఇంటివద్దే ఉంటున్నాడు. ఉపాది కోసం వివిధ రకాల యాప్ లు,బ్యాంకుల ద్వార సుమారు 9 లక్షలు అప్పు చేసి టాటా ఏసీ ఆటో ద్వారా బీమారంలో మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించాడు. ఈక్రమంలో టిఫిన్ సెంటర్ పర్వాలేదు అనిపించిన తర్వాత క్రమక్రమంగా నష్టాలు రావడంతో అవ్యాపారం మానేసి ఇంటి వద్దనే ఉండేవాడు. అనంతరం తిరిగి 2నెలల క్రితం మరింత అప్పుచేసి మల్కనూర్లో అమరవీరుల స్థూపం వద్ద ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇక్కడ కూడా షాప్ నడువకపోవడంతో అప్పులు చెల్లించడానికి ఫోన్లో ఉన్న వివిధ యాప్ ల ద్వారా అప్పు తీసుకున్నాడు. అప్పులు కట్టలేక మనస్తాపం చెంది ఈ నెల 28న రాత్రి రైతు వేదిక వద్ద ఉన్న క్రీడా ప్రాంగణంలో పురుగుల మందు సేవించానని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబసభ్యులు వచ్చి చికిత్స నిమిత్తం ఎంజీఎం



ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి వినోద ఫిర్యాదు మేరకు ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీలో నిధులు నిల్

- బతుకమ్మ పండుగకు నిధులు ఇవ్వరా..
- రాష్ట్రంలో అతిపెద్దదైన బతుకమ్మ పండుగ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లాలోని గ్రామ పంచాయతీలో నిధులు లేక కార్యదర్శులు గ్రామాభివృద్ధి చేయాలంటె ఇబ్బందులు పడుతున్నారు.ఇక 12 రోజులలో రాష్ట్రంలోని అతిపెద్దదైన బతుకమ్మ పండుగ రాబోతుంది.ఆ పండుగకు మహిళలు ఎంతో వైభవంగా సంతోషంతో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారు.పండుగకు ముందు గ్రామాలలో బతుకమ్మ పండుగ ఆట ఆడాలంటే అభివృద్ధి పనులు చేపట్టాలి.కాని గ్రామ పంచాయతీలలో నిధులు లేక కార్యదర్శులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుండి ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి నిధులు రాలేదని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని అతిపెద్దదైన బతుకమ్మ పండుగకు నిధులు లేకుండా ఎలా అభివృద్ధి చేయాని, మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలంటే నిధులు కావాలని అధికారులు అంటున్నారు. 12



రోజులలో బతుకమ్మ సంబరాల కొరకు అభివృద్ధి పనులు చేయకుంటే మహిళలకు బతుకమ్మ సంబరాలు చేసుకోలేరని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా నిధులు త్వరగా అందించి రాష్ట్రంలో అతి పెద్దదైన బతుకమ్మ పండుగకు నిధులు ఇవ్వాలని మహిళలు కోరుతున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

-కుల గణన జరిగిన తర్వాత నే స్థానిక ఎన్నికలు

**లింగాల గణపురం ,సెప్టెంబర్ ,29 (ప్రజాజ్యోతి ):-**
మండల కేంద్రము లో ని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష, తో కలిసి ప్రారంభించారు.వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ అందరికి గొప్ప చరిత్ర ప్రతి ఒక్కరికి తెలిసేలాతెలంగాణ సాధించుకున్నాక వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలనుఅధికారికంగాజరుపుకుంటుస్మరించుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి బడుగు బలహీన వర్గాలకు చెందిన పాపన్న ను చరిత్ర కారులు చిన్న చూపు చూసారని. పాపన్న ఖిలా షాపూర్ లోపుట్టారానిపాపన్న కట్టిన కోట అక్కడ ఉన్నందున దానికి ఖిలా షాపూర్ అని పేరు వచ్చిందన్నారు బీసీ సంక్షేమ శాఖ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్స్రగ్రెషియా బకాయిలు చెల్లిస్తామన్నారు. మన హక్కు ల కోసం, సమస్య ల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు .మనకి తెలియకుండానే మన పూర్వికుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందన్నారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేసారని... ఈనాడు గౌడ కులుస్తులు చైతన్యమయ్యి...పాపన్న ను మార్గదర్శకంగా తీసుకుంటున్నారన్నారు చిన్నతనంలో బానిస, బీద బతుకులు ఎన్ని రోజులు అని ప్రశ్నించి ఇంట్లో నుండి వెళ్ళిపోయి సైన్యాన్ని తయారుచేసిభూస్వాముల ఘడి ల మీద దండయాత్ర చేసిన చరిత్ర పాపన్నది అన్నారు .18 వ శతబ్దం మొదట్లో సర్వాయి పాపాన్న పెద్ద ఎత్తున్న ఉద్యమం చేసి దండయాత్ర చేసి మొదలు వరంగల్ కోట, ఆ



తరువాత భువనగిరి కోట ను ఆక్రమించుకున్నాడన్నారు.తన వెంట వచ్చే సైన్యం కోసం మన జిల్లా లోనే రెండు కోటలు కట్టించాడన్నారు.. అవి ఒకటి ఖిలా షాపూర్, రెండవ ది తాటికొండ అని తెలిపారు .సర్దార్ సర్వాయి పాపన్న సామ్రాజ్యం ఖిలా షాపూర్ నుండి హుస్నాబాద్ వరకు విస్తరింప చేసి బడుగు బలహీన వర్గాలకు ధైర్యం ఇచ్చారాన్నారు ఈ మట్టి లోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్త్వం ఈ జిల్లా లో పుట్టడం మన అదృష్టమన్నారు .కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దూసరి గణపతి , గుర్రం బాలరాజ్, బుసిగంపల ఉపేందర్ , బోయిని రాజు , ఎడ్ల రాజు బుషిగంపల ఆంజనేయులు, తీగల సిద్దు, గౌడ్ సంఘ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీకి మద్దతు ఇవ్వాలి

**–జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నసీధర్**

**శాయంపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**

దేశ ప్రజల కోసం విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నసీధర్ అన్నారు. ఆదివారం మండలంలో కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో 305 బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి బూత్ లో సభ్యత్వ అభియాన్ లో భాగంగా ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. మధ్యతరగతి అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ కి మద్దతుగా ప్రతి ఒక్క భారతీయుడు నిల్వాలని అన్నారు. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వడానికి 8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. తద్వారా మన దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవచ్చని మన దేశంలో కొన్ని దుష్టశక్తులు దేశాన్ని ముక్కలుగా



విభజించాలని చూస్తున్నాయని అవి గమనించి మనం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి భూత్ అధ్యక్షులు బాసా ని నవీన్ కోమటి రాజశేఖర్ పొన్నం సాంబయ్య గాదె సుధాకర్ రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో బొడ్డెమ్మ సంబరాలు

**– బహుమతులు అందజేసిన ఏకెఆర్ కన్స్ట్రక్షన్స్ బాధ్యులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

బొడ్డెమ్మ పండుగ అనగానే తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంప్రదాయబద్ధంగా చేసుకునే రెండు పండుగలు గుర్తుకువస్తాయి. అవే బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలు. ఈ పండుగలు తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ఇష్టమైన పండుగలు. తెలంగాణ సంప్రదాయం పాటించే వారు తప్పకుండా బొడ్డెమ్మ పండుగ జరుపుకొంటారు. నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో వాడవాడన బొడ్డెమ్మ పండగను వివాహం కానీ యువతులు, మహిళలు ఆనందంగా జరుపుకుంటున్నారు. బక్కి వాడ, యాదవ నగర్, చిన్నరొడ్డు శెంకేశి వాడ లలో నిర్వహిస్తున్న బోడ్డెమ్మ నవరాత్రుల ఉత్సవానికి ఆదివారం ఏకెఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ డైరెక్టర్స్ తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, ఆరె కార్తీక్ పటేల్, బక్కి రంజిత్ పటేల్ హాజరై మహిళలకు, చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతినే దేవతగా



పూజించే, స్త్రీలలో ఉన్న ఆధ్యాత్మికమైన శక్తికి ప్రతిరూపకంగా జరుపుకునే పండుగ బొడ్డెమ్మ అని అన్నారు. అనంతరం ఈ బొడ్డెమ్మ పండుగను ప్రోత్సహించేందుకు వాడవాడలో ఏర్పాటుచేసిన బొడ్డెమ్మ పండుగ మహిళా కమిటీలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు మండల మొగిలి, చాపల నాగరాజు, ఇమ్మిడిశెట్టి, కిషన్, సురేష్, రాకేష్, ఇంద్రసేనా తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**వెంకటాపురం సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తిమృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని యోగితానగర్ గ్రామానికి చెందిన నాగుల. చంద్రరావు, తండ్రి నాగుల స్వామి వయసు 40 సంవత్సరాలు గ్రామ సమీపంలోని వెంకటాపురం-వాజేడు ప్రధాన మార్గం వెంట నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. అది గమనించిన గ్రామస్తులు వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించారు. యాక్సిడెంట్ కు గురైన వ్యక్తిని అంబులెన్స్ హుటా హుటిన వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి చనిపోయినట్టుగా



నిర్ధారించారు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై-2 ఆంజనేయులు వచ్చి మృతుని వివరాల అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తామని తెలిపారు. సోమవారం ఉదయం పోస్టుమార్టం చేసిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉంది. మృతునికి భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారని, యోగిత నగర్ గ్రామస్తులు తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఫ్రీజర్ డొనేట్ చేసిన కుటుంబ సభ్యులు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :**

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి ఫ్రీజర్ డొనేట్ చేసిన జానా కుటుంబం. మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన ఫ్రీడమ్ ఫైటర్ జాన ఆగయ్య సంవత్సరం క్రితం మృతి చెందడంతో ఆగయ్య కుటుంబ సభ్యులు గ్రామానికి తల్లిదండ్రుల పేర ఫ్రీజర్ను డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఆగయ్య పెద్ద కుమారుడు జాన రమేష్ మాట్లాడుతూ మా నాన్న స్వతంత్ర సమరయోధులు వారి పేరు మీద గ్రామానికి జాన. అగయ్యా..లక్ష్మి.దంపతుల జ్ఞాపకార్థం..ఫ్రీజర్ డొనేట్ చేశాం అన్నారు.గ్రామపంచాయతీకి ఆదివారం మా కుటుంబ సభ్యుల సమక్షంలో అ అందజేశాము అన్నారు .ఈకార్యక్రమంలో జాన.రమేష్, ప్రవీణ్. కూతురు శారద,.కుటుంబ సభ్యులుశ్యామల,రమ,దివ్య,భరత్,అనుష,అర్చన,అఖిల,భగత్,తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**తొర్రూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి ) :**

స్నేహితుని కుటుంబానికి ఆదివారం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొమ్ము రామచందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయనతోపాటు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10 తరగతి చదివిన స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తలచారు. అనుకున్నదే తడవుగా స్నేహితులతో మాట్లాడి 20 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సదరు మొత్తాన్ని భార్య రమ, కుమారులు శ్రీకాంత్, రాజుకు అందజేశారు. సహాయం చేసిన వారిలో దీకొండ శ్రీనివాస్, వెంకటరమణ, కృతి రెడ్డి, ఎద్దు కొమురెల్లి, సారయ్య, బాదం వెంకన్న, శ్రీనివాసచారి, సునీత, సంధ్యారాణి, కుమారస్వామి,వెంకటరెడ్డి,మేష్, ఐలయ్య, పద్మ, హేమలత.నవీన్.సంపత్,వెంకటేశ్వర్ల, రాజు, ఉమారాణి , కవిత, సోమనరసయ్య, రామ్మూర్తి, ప్రవీణ్,కొమ్ముఅరుణ, శ్రీలత,రమ ఉన్నారు.

# ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

– వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

– మెడికవర్ హాస్పిటల్ లొ అదునాతన ఇంట్రా విజువల్ ఆల్ట్రా సౌండ్ పరికరం ప్రారంభం




**హన్మకొండ,సెప్టెంబర్29(ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరు గుండె ఆరోగ్యం పట్ల అవగాహనా కల్గి వుండాలి వరల్డ్ హార్ట్ డే సందర్బంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా వరంగల్ లో మొదటిసారి గుండెకు సంబందించిన అదునాతన ఇంట్రా విజువల్ ఆల్ట్రా సౌండ్ పరికరాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మన జీవన శైలిలో వచ్చిన మార్పుల కారణంగా వయస్సు తో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు 50 నుండి 60ఏళ్ళు పైబడిన వారిలోనే హార్ట్ ఎటాక్ లు వచ్చేవని కాని ఇప్పుడు స్కూల్ విద్యార్థులలో కూడా హార్ట్ ఎటాక్ లు వస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం మన ఆహారపు అలవాట్లు, శరీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం వంటివి ప్రధాన కారణాలని వివరించారు. ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండలాని, నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రవణ్ కుమార్ కార్డుయాలాస్ట్, అల్లాడి సృజన సర్జన్ , సెంటర్ హెడ్ ప్రమోద్, ఏజిఎం హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# సిరి స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

– కేయూ పాలకమండలి సభ్యురాలు కె.అనిత రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్29(ప్రజా జ్యోతి):**

సిరి స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయంమని కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు కె. అనిత రెడ్డి అన్నారు.కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో మూడు నెలలు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ పూర్తి చేసుకున్న 75 మంది అభ్యర్థులకు సిరీ స్వచ్ఛంద సంస్థ ద్వారా సర్టిఫికెట్స్ బహుకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ అధ్యక్షత వహించగా కాకతీయ పాలకమండలి సభ్యురాలు కె అనిత రెడ్డి, స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నిర్మల, పాలడుగుల సురేందర్, సారీ ఫిద్దీన్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ మహమ్మద్ పాషా, కుమార్ స్వామి, రాజారాం, సంస్థ ప్రతినిధులు డాక్టర్ పరికి సుధాకర్, టీచర్స్ లత, రమాదేవి, విజయలక్ష్మి తిరుమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే అనిత రెడ్డి మాట్లాడుతూ సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక స్వలంబన కోసం మూడు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీ వర్క్ కోచింగ్ అందించడం అభినందనీయమని సంస్థ నిర్వాహకులు డాక్టర్ పరికిపండ్ల సుధాకర్ ను అభినందించారు.

# కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

–సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి) :**




సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని లిసిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని గబెట గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖా మహాసభ ఇంజ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గంగాపురం మహేందర్ పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు పోష బోయిన అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మహేందర్ మాట్లాడుతూ స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా పది సంవత్సరాల కాలంలో కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటుతున్న పేదోడు సొంతింటి కల గానే మిగిలిపోతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా రెండవసారి ముక్కెర నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇంజ వెంకటస్వామి, వంగ సత్తిరెడ్డి, పోష బోయిన అంజయ్య,ముక్కెర తిరుపతి, జిట్టబోయిన సోమన్న,ముక్కెర సోమన్న,కొండెబోయిన కనకరాజు,పోష బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం



– ప్రజలకు సిపిఆర్ పై అవగాహన అందించిన వైద్యులు

– ధూమపానం,మద్యపానం, జంక్ ఫుడ్ తీసుకోవద్దు

– నిత్యం వ్యాయామం, యోగా లాంటి కార్యక్రమాలు పాల్గొనాలి

**హన్మకొండ, సెప్టెంబర్29(ప్రజా జ్యోతి):**

వరంగల్ మహానగరములో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఏకశిలా హాస్పిటల్ వారి ఆధ్వర్యములో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి పడిపోయిన వారిని రక్షించే పద్దతి, సిపిఆర్ విధానాన్ని హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ ముందు,అవగాహన కల్పించారు.ఏకాశీలా హాస్పిటల్ చైర్మెన్ కర్ణాకర్ రెడ్డి , డైరెక్టర్లు డాక్టర్ రమేష్ ఇంటెన్సివ్ కేర్ హెచ్ ఓ డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, టీమ్ ,ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ మాదని,డాక్టర్ అనిల్ లు మాట్లాడుతు గుండె పోటు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను




వివరించారు. గుండె పోటు కి సంబంధించిన లక్షణాలను వివరిస్తూ ఏ విధమైన ఆరోగ్య పరమైన ఆహారపు అలవాట్లను, ఎంత మోతాదులో ఏ టైం లో తీసుకోవాలో వివరిస్తూ చెడు అలవాట్లను గుండె పోటుకు కారణం అయ్యే ధూమపానం, మద్యపానం,జెంక్ ఫుడ్, ఏ రకమైన చెడు ఆహార పదార్థాలను తీసుకోవద్దో వివరించారు. హాస్పిటల్లో తీవ్ర మైన గుండెపోటు వచ్చి ఆగిన గుండె కి 12 సార్లు సిపిర్ చేసి వచ్చి తిరిగి మళ్లీ అ గుండె కొట్టుకునే విధంగా చేసి వారిని రక్షించి ఆరోగ్య వంతగా డిశ్చార్జ్ చేసిన విధానాన్ని పేషంట్ లకు లైవ్ లో వివరించారు. ఇలాంటి పేషంట్ల ని ఎంతో మందికి తిరిగి ప్రాణం పోశామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమములో డాక్టర్ లావణ్య, డైటిషియన్ డాక్టర్ అనూష , డాక్టర్ వెంకట్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీదేవి, వైద్య బృందం వాగ్దేవి,రెమా స్కూల్ ఆఫ్ నర్సింగ్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్, పోలీస్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో పొలిటికల్ హీట్





**– కేటీఆర్ వాక్యాల నేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని సవాల్**

**– చీరే, గాజులు, పూలతో నయీమ్ నగర్ బ్రిడ్జి మీదికి కాంగ్రెస్ శ్రేణులు**

**– చదువుకొన్న సంస్కార హీనుడు కేటీఆర్**

**– వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ, సెప్టెంబర్29(ప్రజా జ్యోతి):**

ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విసిరిన సవాల్ కి అనుగుణంగా ఉదయం 10గంటలకు కార్యకర్తలతో కలిసి నాయిమ్ నగర్ బ్రిడ్జి వద్దకు వచ్చారు. నాయిని రాజేందర్ రెడ్డికి ఆయన అభిమానులు చేసిన పూలభిషేకం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అనగానే బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లకు లాగులు తడుస్తున్నాయి.చదువుకొన్న సంస్కార హీనుడు కేటీఆర్ వాడు వీడు అనే పదజాలం వాడుతున్న కేటీఆర్ ఇదేనా నీ సంస్కారం అని ప్రశ్నించాడు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే బిఆర్ఎస్ హాయంలో కట్టారు అనడం నీ రాజకీయ వివేకానికి వదిలేస్తున్న అన్నారు.3రోజుల క్రితం విసిన సవాల్ ప్రకారం తను ఆదివారం 10గంటలకు నయామ్ నగర్ బ్రిడ్జ్ కి వచ్చానని తన సవాల్ ను స్వీకరించి నాయిమ్ నగర్ పరిసర ప్రాంతల ప్రజలను, వ్యాపార వాణిజ్య శ్రేణులను అడగండి.నాయిమ్ నగర్ బ్రిడ్జి బీఆర్ఎస్ వాళ్ళు నిర్మించారని ఒక్కరు చెప్పిన రాజీనామ చేస్తా అని అన్నారు.దొంగ యుట్యూబ్ ఛానెల్ తో పబ్బం గడిపే మీరు మామ్మల్ని విమర్శించే నైతిక హక్కు లేదు.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ పక్కద్రోవ పట్టించేందుకు దొంగ యుట్యూబ్ ఛానెల్ లతో పబ్బం గడుపుతున్న కేటీఆర్ అండ్ బి ఆర్ ఎస్ టీం అని విమర్శించారు.రోజుకు ఒక్కసారి దొంగమాదిరి మీడియా లో మాట్లాడటం మళ్ళీ ఫామ్ హౌసులకు పోవడం నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణ మొదటి దశ నుంచి బీజేపీ పార్టీ కార్పొరేటర్, స్థానిక ప్రజలు ఉన్నారు. ప్రతి రోజు తను, మేయర్, కలెక్టర్,కమిషనర్ ఇతర అధికారులంతా పర్యవేక్షించం అన్నారు.ప్రజలు పక్కనబెట్టిన మీ బుద్ధి ఇంకా మారలేదు,మీ అహంకారం ఇంకా పోలేదు పొద్దున లేస్తే అభివృద్ధి జీర్ణించుకోలేక ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.అభివృద్ధి చేయాలేని దద్దమ్మలు హరీష్ రావు, కేటీఆర్ అన్నారు.మీ మొహాలకు ఏనాడైనా స్వతంత్రంగా పోయి ముఖ్యమంత్రి ని నిధులు అడిగిన దాఖలాలు ఉన్నాయా మీ మాటలు కోటలు దాటుతాయి చేతలు వాకిలి కూడా దాటలేవు అన్నారు.తను పూలభిషేకం కోరుకోలేదు కాని ప్రజలు తమ అభిమాని ఆ రూపంలో చూపించడం పట్ల మీకు కడుపు మంట ఎందుకు అని ప్రశ్నించారు.మీ మాదిరి ఏ రోజు కూడా కాళ్ళు మొక్కిచ్చుకునే తత్వం మాది కాదు కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో తను మాటలలో డబల్ పిజి చేసిన,నేను నోరు తెరిస్తే నువ్వు నీ సువర్టుపురం బ్యాచ్ ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, శ్రీమాన్, ఎస్సీ సెల్ కన్వీనర్ పెరమండ్ల రామకృష్ణ, మలిదశ ఉద్యమకరిని రహిమునిసా బేగం, తోట పవన్, బోడ డిన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే పొన్నం యువసేన లక్ష్యం

**– పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్**



**హన్మకొండ, సెప్టెంబర్29(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇటీవలే అనారోగ్య కారణంతో చనిపోయిన మామునూరు కొమురయ్య వారి భార్య అయిన లచ్చమ్మ ను, కుమారుడు తిరుపతి, చంద్రమౌళి లను పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ ఆదివారం పరామర్శించారు. అనంతరం మామునూరు కొమురయ్య చిత్రపటానికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ ఆకలి కేకలు తెలిసిన వాడిని నిరుపేద కుటుంబాల యొక్క పరిస్థితులలో మెదిలిన వాడిగా నిరుపేద కుటుంబాలంటే ఏటువంటి దినస్థితిలు ఉంటాయో తెలిసిన వాడిని కాబట్టే నిరుపేద కుటుంబాలకు ఉడుతభక్తి సహాయంగా నిరుపేద కుటుంబాలకు సేవే చేయాలనే లక్ష్యంతో పొన్నం యువసేన అనే పేరుతో కార్యక్రమలు మండలంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తూ వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని ఏటువంటి కులము మతము రాజకీయ భేదాలు లేకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమం చేస్తున్న సహాయము ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యము పొన్నం యువసేన యొక్క లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు చల్లూరి వేణు, పులాటి తిరుమల్ రావు, గుండేటి లక్ష్మీనారాయణ, మేకల బాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుమల వినోద్, మామునూరు కిషోర్, గాజుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు... తస్మాత్ జాగ్రత్త

**– ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో మందుబాబులను కట్టడి చేసేందుకుగాను వరంగల్ ట్రాఫిక్ విభాగంలోకి బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి. ఇకపై మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా వుండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ తెలియజేసారు. ట్రైసిటి పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీతో పాటు శాంతి భద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదురయ్యే సమస్యలను, దాడులను నియంత్రించి పోలీస్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించేందుకుగాను పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయము నుండి మంజూరైన బాడీ వార్న్ కెమెరాలను వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. కమీషనరేట్ పరిధిలోని మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు మూడు చొప్పున బాడీ వార్న్ కెమెరాలను అందజేయడం జరిగింది. ఇకపై నగరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు బాడీ వార్న్ కెమెరాలను ధరించి తనీఖీలు చేపట్టడం జరుగుతుంది. తద్వారా తనిఖీల సమయంలో ఎవరైన వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన, దూషించి మరే ఇతర విధులను ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారి ఒంటి మీద వున్న కెమెరా సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రికరించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు తనీఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అనువుగా వుంటుందని ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, షూకూర్, నాగబాబుతో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# పదవి విరమణ సన్మాన మహోత్సవం.

**-స్ఫూర్తిదాయకుడు శ్రీధర్ల ధర్మేంద్ర..**

**-ఎమ్మెల్యే నాయిని.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి :**



హన్మకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( కో ఎడ్యుకేషన్)లో కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న ఎస్ ధర్మేంద్ర పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయునిగా ఎస్ ధర్మేంద్ర తన ప్రస్థానాన్ని ప్రారంభించి, జూనియర్ కాలేజి లెక్షరర్ గా, ప్రిన్సిపాల్ గా పనిచేసి అధ్యాపక వృత్తికి వన్నె తెచ్చిన మంచి స్ఫూర్తి దాయకుడు, స్నేహశీలి, సమాజ సేవకుడు ధర్మేంద్ర అని అన్నారు. అనంతరం అధ్యాపక సంఘాలఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కు హాజరైన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి, సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ లు మాట్లాడుతూ నేడు పదవి విరమణ పొందుతున్న ఎస్ ధర్మేంద్ర పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు అధ్యాపకుడిగా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా, ఇతరులకు మార్గదర్శకంగా ఉంటూ, ప్రిన్సిపాల్ గా ఒక మంచి అడ్మినిస్ట్రేటర్ గా తన భాధ్యతలు నిర్వర్తిస్తూ, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించే విధంగా ప్రణాళికను రూపొందించి, అధ్యాపకులతో కలిసి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కృషి చేసిన గొప్పవ్యక్తి మా ధర్మన్న అని కొనియాడారు...తన భావి జీవితం అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు...అనంతరం అధ్యాపక సంఘాల నాయకులు, అధ్యాపకులు,కుటుంబ సభ్యులు ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర,శోభ దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ ఏ గోపాల్, జి జే ఎల్ ఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ శ్రీనివాస్ రెడ్డి, పలు కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపక సంఘాల నాయకులు, అధ్యాపకులు,రిటైర్డ్ అధికారులు, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.